# గుంటూరు వార్త

## సెమీక్రిస్మస్‌ను జిఎంసి అధికారికంగా నిర్వహించాలి

గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 19, ప్రభాతవార్త : నగరపాలక సంస్థ అధికారులు అధికార పూర్వకంగా సెమీ క్రిస్మస్ వేడులను క్రైస్తవ కార్మికులు ఉద్యోగుల అధికారుల నిమిత్తం నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరిని వారి చాంబర్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్



ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గతంలో 4పర్యాయాలు గాంధీ పార్కులో మా యూనియన్ అభ్యర్థన మేరకు నగరపాలక సంస్థ నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. ముస్లీం సోదరుల పవిత్ర పండుగలను సైతం నగరపాలక సంస్థ అధికారులు అధికార పూర్వకంగా నిర్వహిస్తునా న్నరని సంక్రాంతి సంబరాలు పేరిట హిందలూ సోదరలు పండుగ సైతం అదే తరహాలో అధికార పూర్వకంగా నిర్వహిస్తున్నారని మధుబాబు పేర్కొన్నారు. క్రిస్మస్‌లోపు ఒక తేదిని నిర్ణయించి ఈ 5వ సెమీ క్రిస్మస్ వేడుకలను విజ్ఞానమందిరంలో జరిపించాలని కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అందుకు కమీషనర్ పరిశీలించడం జరుగుతుందని హామీ ఇచ్చారని మధుబాబు పేర్కొన్నారు. కమీషనర్ తప్పకుండా ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను జరిపిస్తారని మధుబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి నాగిపోగు సుమన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సోమవారం కలెక్టరేట్‌లో స్పందనకార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి



సోమవారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## పవన్‌కు రాజకీయం తెలియదు: 'సజ్జల'



విజయవాడ, డిసెంబరు19, ప్రభాతవార్తప్రతినిధి: డైలాగులకు చప్పట్లు కొట్టించుకోవాలనే ఆకాంక్ష తప్ప, జెఎస్పీనేత పవన్‌కు రాజకీయాలు తెలియవని వైకాం గ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తన అభిమానులను ఆలరించే ప్రయత్నం తప్ప పవన్‌కు వాస్తవ దృక్పధంతో మాట్లాడే తత్వం లేదన్నారు. పవన్ రాజకీయాలకు పనికి రాడని వ్యాఖ్యానించారు. ఆయన టీడీపీకి అమ్ముడు పోయారన్న దాన్లో నిజం ఉందనడానికి ఆయన డైలాగులు నిదర్శనమన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ సజ్జల జెఎస్పీ అధినేత పవన్ ప్రభుత్వంపైన, సీఎం జగన్‌పైన చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఆయన రాజకీయం తెలియదు, చంద్రబాబు రాసిన స్క్రిప్ట్ చదవడం తప్ప అన్నారు.

వివరాలు మెయిన్‌లో

## ఎపి స్కిల్ సెటర్లలో ప్రభుత్వ సలహాదారు శ్రీధర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ

అమరావతి, డిసెంబర్19, ప్రభాతవార్త: విజయవాడ విద్యాధరపురంలోని దిన్ దయాళ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కేంద్రాలను ఎపి స్కిల్ అండ్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారు జి.శ్రీధర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇకల్ సెంట్రల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో స్థిరపడాలని సూచించారు.. విద్యాధరపురంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు.





ఈసందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. సొసైటీ ఫర్ ఎంప్లాయీ మెంట్ జనరేషన్, ఎంట్రర్ ప్రైజ్ డెవలప్‌మెంట్ ఈడీ పార్థసారధి, ఆయా కేంద్రాల సమ న్వయ కర్తలు, జెడీఎంలు పాల్గొన్నారు.

## డ్వాక్రా సృష్టికర్త చంద్రబాబు: మహమ్మద్ నశీర్

గుంటూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసిన సృష్టికర్త తెదేపా అధినేత చంద్ర బాబు అని గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ అన్నారు. సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ అంగన్వాడీ , డ్వాక్రమా సాధికారత సంస్థ అధ్యక్షురాలుగా చీదర్ల మల్లిక, ప్రధాన కార్యదర్శిగా షేక్ దిల్షద్, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈసందర్భంగా నశీర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పార్లమెంట్ నియోజవర్గ అంగన్వాడీ అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ గుడిపల్లి వాణి, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, పోతురాజు సమత తదితరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కొప్పురావూరి సావిత్రి, కందుకూరి కుమారి, పాశం ఉమామహేశ్వరి, మౌనిక, మహాలక్ష్మి, శ్రీలక్ష్మి, జయమ్మ, ధనలక్ష్మి, శివనాగేంద్రం, మొబీనా, అంజలి దేవి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో పోలీసు రాజ్యం: వర్ల రామయ్య

### - జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు



ఏపీలో పోలీసు రాజ్యం కొనసాగుతుందని, శాంతి భద్రతలు పూర్తిగా కరువయ్యాయని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, జాతీయ కార్యదర్శి వర్లరామయ్య ఆరోపించారు. మాచర్ల ఘటనప వర్ల రామయ్య జాతీయ మానవహక్కులు కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు. ఆ మేరకు ఆయన ఎన్‌హెచ్‌ఆర్‌సీకి లేఖ రాసారు. అధికార పార్టీతో కొంత మంది పోలీసులు కుమ్మక్కవడంతో రాష్ట్రంలో పౌరహక్కులు కాలరాయబడుతున్నాయని వర్ల తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసారు.

వివరాలు మెయిన్‌లో

## ఆంధ్రక్రైస్తవ కళాశాల ఆధ్వర్యంలో పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలు

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం ఆంధ్ర క్రైస్తవ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి ,దేశానికి మంచిపేరు తీసుకురావాలని తెలియజేశారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం మంచి ఆరోగ్యం విద్యార్థులకు కలుగుతాయని అవి ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పోటీలు నిర్వహిస్తున్నందుకు ఆంధ్ర క్రైస్తవ కళాశాల యాజమాన్యాన్ని



అభినందించారు. ఈ పోటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని పది కళాశాలల నుండి టీములు వచ్చాయి. ఉదయం నాకౌట్ మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో నాలుగు జట్లు లీగ్‌లోకి ప్రవేశించాయి. అవి ఆంధ్ర క్రైస్తవ కళాశాల గుంటూరు, ఆర్‌వీఆర్ జేసి ఇంజనీరింగ్ కాలేజ్, గుంటూరు, వాగ్దేవి కళాశాల నరసరావుపేట, ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎ.ముప్పాళ్ళ మంగళవారం లీగ్ పోటీలు జరుగుతాయి. తదనంతరం విశ్వవిద్యాలయం జట్టు ఎంపిక జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మాలపాటి మోజెస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి.ఏ.ప్రీతం ప్రకాష్, యూనివర్సిటీ పరిశీలకులు డాక్టర్ డి.సూర్యనారాయణ, కళాశాల సెలక్షన్ కమిటీ మెంబర్ శ్రీనివాస్, ఏసి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయకుమార్, అధ్యాపకులు బి.నిర్మల, టి.చంద్రబాబు పాల్గొన్నారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన కోచ్‌లు మరియు మేనేజర్లు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ఫౌండేషన్ కృషి



గుంటూరు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : సమాజం పట్ల తమవంతు భాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భజరంగ్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఫౌండేషన్ నిర్వాహకులు అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పట్టాభిపురం లోని ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 21న సిఎం జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తమ ఫౌండేషన్ ఏడాదిపాటు పలు సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనుందన్నారు. 21న తమ స్వగ్రామమైన పొన్నూరు సమీపంలోని మామిళ్ళపల్లి గ్రామంలో మెగా కంటి పరీక్షా శిబిరం నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామన్నారు. అలాగే విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్, తలసేమియాతో బాధపడే వారికి ఉచితంగా రక్తం ప్యాకెట్స్ అందిస్తామన్నారు. అలాగే ఎంపిక చేయబడ్డ వివిధ ప్రాంతాల్లోని వాలంటీర్లకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలపై పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

## సిఎం జగన్ పాలనలోనే సేదల సంక్షేమం: శ్రీదేవి

తుళ్లూరు, డిసెంబర్19, ప్రభాతవార్తః వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతనే మాకు మంచి జరుగుతుందని.. సంక్షేమ పథకాలతో పుట్టింటివారి కంటే అధికంగా లబ్ధి చేకూరుస్తున్న



జగనన్నకే మరోసారి మా దీవెనలు ఉంటాయని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. సోమవారం తుళ్లూరు మండలం లింగాయపాలెం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటింటికి వెళ్లి మూడున్నరేళ్లలో సంక్షేమ పథకాలతో పొందిన లబ్ధిని వివరిస్తూ బుక్లెట్ అందజేశారు. ఈ క్రమంలో పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. చేయూత, ఆసరా, పింఛన్, సున్నా వడ్డీతో లబ్ధి పొందామని.. ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎంగా ఉంటేనే మళ్లీ సంక్షేమ పథకాలు అందుతాయని.. టీడీపీ దొంగల మాటలు విని మోసపోవద్దని సూచించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తుళ్లూరు ఎస్ఐ వెంకటరవి బదిలీ

తుళ్లూరు, డిసెంబర్19, ప్రభాతవార్తః తుళ్లూరు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన వెంకటరవి బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ బదిలీ నేపథ్యంలో ఆయన సహచర సిబ్బంది తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో సన్మాన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తుళ్లూరు డీఎస్పీ పోతురాజు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి చేశారన్నారు. పోలీస్ శాఖలో ఏ అధికారికైనా వ్యక్తిగత విలువ చాలా ముఖ్యమని.. అది వెంకటరవిలో ఉందన్నారు. సీఐ ఆనంద్ మాట్లాడుతూ ఎస్ఐ వెంకటరవి విధి నిర్వహణలో నిజాయితీగా ఉంటూ నేరాల పట్ల కఠినంగా వ్యవహరిండన్నారు. మరోవైపు మండల ప్రజలతో కలిసిమెలసి ఉంటూ, కలుపుకుని పోతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిజమైన నిర్వచనంగా నిలిచారన్నారు. పలువురు గ్రామ మహిళా పోలీసులు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న మహిళా పోలీసులకు ఎస్ఐ వెంకటరవి మార్గదర్శకమన్నారు. పోలీస్ శాఖకు సంబంధించి చాలా విషయాలు ఆయన వద్ద నేర్చుకున్నామని.. తమకు ఎటువంటి సందేహం వచ్చినా ఎస్ఐ వెంకటరవికి చెబితే పరిష్కారం దొరికేదన్నారు. ప్రొబేషన్ డిక్లరేషన్‌కు సంబంధించి పరీక్షల సమయంలో ఆయన మాలో ఆత్మ విశ్వాసాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుల్తాన్ భాషా, ఎస్ఐ సోమేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, డిసెంబరు 19 ప్రభాతవార్తః నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రెంటచింతల మండలంలోని తుమృకోటలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



అందించాలని శ్రమిస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు వైఎస్ఆర్ చేయూత, విద్యార్థులకు అమ్మఒడి, అర్హులకు నివేశిత కల్పించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. పేదల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్ధేశ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు అందిరికీ అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు పరిచామని, ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలన్నదే తమ లక్ష్యమన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కే పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మోర్తాల ఉమమహేశ్వరరావు, గొట్టం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వినుకొండను రోల్‌మోడల్‌గా చేస్తా: ఎమ్మెల్యే 'బొల్లా'

వినుకొండ, డిసెంబర్19, ప్రభాతవార్త: వినుకొండ పట్టణాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 8వ వార్డు పరిధిలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



బొల్లా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేశారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాతే వినుకొండలో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అరాచకానికి అడ్డుపడితే

## దాడులు చేస్తారా?

మాచర్ల, డిసెంబరు 19 ప్రభాతవార్తః మాచర్ల నియోజకవర్గంలో మీ అరాచకాలకు అడ్డుపడితే దాడులు చేస్తారా అంటూ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ప్రశ్నించారు. నిజాలు చెప్పడమే మీకు రాదంటూ దుయ్యబట్టారు. పోలీసుల సాయంతో అకారణంగా అరెస్టులు చేయించడం, ఇబ్బందులు పెట్టించడం, భయాందోళనలు కలిగించడం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక జరిగిన హత్యలు, అరాచకాలపై తాము న్యాయ విచారణకు సిద్ధంగా ఉన్నామని, వీరు సిద్ధమేనా అని



మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

ప్రశ్నించారు. మీరు హత్యలు చేసి బ్రహ్మారెడ్డి వచ్చా నియోజకవర్గంలో ఫ్యాక్షన్ పెరిగిపోయిందని అనడం సిగ్గు చేటన్నారు. గత శుక్రవారం రాత్రి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం తమ పార్టీ కార్యకర్తలు నిర్వహిస్తుంటే వైసీపీ నేతలు దాడికి దిగారన్నారు. తమ కార్యకర్తలు వారి దాడులను ప్రతిఘటించారన్నారు. తనను ఊరు నుంచి పంపి తమ పార్టీ కార్యకర్తల గృహాలపై దాడులకు దిగి ధ్వంసం చేశారన్నారు. తనను కాపాడేందుకు పార్టీ కార్యకర్తలు పౌరుషంగా, పట్టుదలగా శ్రమించారన్నారు. ఎన్ని ఇబ్బందులొచ్చినా పార్టీ కార్యకర్తల కోసం తాను అండగా ఉంటానని బ్రహ్మారెడ్డి అన్నారు.

# పేదవిద్యార్థులకు చదువే ఆయుధం

సత్తెనపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పేద విద్యార్థులకు చదువే ఆయుధమని, పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఇబ్బంది పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులతో సంస్కరణలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామ ంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ నెల 21వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని ఆదరణ, మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమంలో దుప్పట్లు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఎంపిపి ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వనరులను, వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అబ్బాయిల కన్నా అమ్మాయిలే బాగా చదువుతున్నారన్నారు. మీరంతా మీ లక్ష్యాల మేరకు చదువుకొని ఉన్నత స్థితికి చేరుకొని జీవితంలో స్థిరపడే వరకు మీకు అండగా ఉండేందుకు ఈ ప్రభుత్వం అమ్మఒడి, విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థి స్థాయి నుండే సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. మొక్కలు పెంచడం వంటి సామాజిక కార్యక్రమాల్లో మీరు కూఆ భాగస్వాములు కావాలని సూచించారు. ఆదరణ, మొల్లమాంబ ఆశ్రమంలో 60 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ



చేశారు. వృద్ధులతో మాట్లాడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్‌లు షేక్.నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని గుజ్జర్లపూడి విజయ కమల, కౌన్సిలర్‌లు అవ్వారు శ్రీను, నాయకులు గని, మోషే, తుమ్మల వెంకటేశ్వర్లు, వళ్ళెం నరసింహారావు, సహారా మౌలాలి, జొన్నలగడ్డ ఆనంద్, బచ్చు మనోహర్, శిరిగిరి వెంకట్రావు, పెండెం బాబూరావు, మోషే, ఆకుల హనుమంతరావు, సంకుల తిరుపతిరావు, పిఎంసి ఛైర్మన్ ఏడుకొండలు, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో జిఆర్‌సిఆర్‌కె శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల విజయభేరి

పెదకూరపాడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నరసరావుపేటలో జరిగిన ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పెదకూరపాడు జిఆర్‌సిఆర్‌కె చైతన్య పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు గుంటూరు జిల్లా తరపున ఎంపికై ప్రతిభ కనబరిచారు. అదే విధంగా తెనాలిలో



జరిగిన వాలీబాల్ సబ్ జూనియర్ మీట్‌లో జిఆర్‌సిఆర్‌కె శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థినీ విద్యార్థులు ఎంపికై గుంటూరు జిల్లా తరపున సత్తా చాటారు. పాల్గొన్న ప్రతి ఈవెంట్లోను విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఈ క్రీడల్లో విద్యార్థులు మెరుగ్గా రాణించేందుకు స్కూల్ డైరెక్టర్ రాము, పీఈటీలు అబు బకర్, నాయక్‌లు అందిస్తున్న సహకారం అభినందనీయం. అండర్-14 గరల్స్ విభాగంలో సాధినేని నేహా, పమిడాల తన్వి, అండర్-14 బాయ్స్ విభాగంలో వేముల ప్రదీప్, అండర్-17 గరల్స్ విభాగంలో శిల్లా లిఖితరెడ్డి, ఆలూరి హర్షిత, మందడపు వలివా, అండర్-17 బాయ్స్ విభాగంలో సాధినేని అన్వేష్, షేక్.అఫ్జల్, మద్దిగుంట్ల శ్రీగణేష్ ప్రతిభ కనపరిచారు.

## రైతుభరోసా కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజుపాలెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని జెడ్పిటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి మాట్లాడుతూ



రైతులు పండించే ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలన్నారు. బయట దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. మండల వ్యవసాయ అధికారి వెంకట నరసయ్య మాట్లాడుతూ కొను గోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించదలచిన రైతులు ముందస్తుగా పంట నమోదు, ఈకెవైసి పూర్తి చేసుకున్న రైతులు మాత్రమే విక్రయించుటకు అర్హులన్నారు. రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రంలో వరి ధాన్యాన్ని నాణ్యత పరీక్షలు చేయించి, ప్రభుత్వం ప్రకటించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లయితే విక్రయించుటలకు రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా తేమ శాతం 17 శాతం రంగు మారిన గింజ, మొలకెత్తిన గింజలు, చెడిపోయిన ధాన్యం 5 శాతం, చెత్త, తాలు 1 శాతం, మట్టి రాళ్ళుపెల్లలు మొదలగునవి 1 శాతం ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విఏఏ జి.జయలక్ష్మి, జిడిసిసి సిబ్బంది, రైతు భరోసా వాలంటీర్, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా క్రీడా పోటీలు



విజయపురిసౌత్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రీడా కార్యక్రమాలు విజయపురిసౌత్ జింఖానా గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. మొత్తంగా ఐదు టీములు పాల్గొనగా మొదటగా తోట టీం, ఏపిఆర్‌డిసిలు తలపడగా తోట టీం, ఏపిఆర్ డిసిలు తలపడగా తోట టీం విజయం సాధించింది. తర్వాత డౌన్ మార్కెట్ టీం, తోట టీం తలపడగా డౌన్ మార్కెట్ టీం విజయం సాధించింది. తరువాత డౌన్ మార్కెట్ టీం, హోమ్ టీం తలపడగా డౌన్ మార్కెట్ టీం విజయం సాధించింది. టాస్ వేసి ఆటను ప్రారంభించిన వైఎస్సార్‌సిపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, ఎంపిపి బూడిద శ్రీనివాసరావు, నరసింహమూర్తి చేతుల మీదుగా విజేతలకు నగదును బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగిరాల రామిరెడ్డి, వెంకట్రామయ్య, మృత్స్యకారుల ప్రెసిడెంట్ కారే ముసలయ్య, మల్లె శ్రీను, సుమన్, చిన్న, గౌరిరెడ్డి, బాలరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఆర్‌డిసిలో సెమీక్రిస్మస్ వేడుకలు



విజయపురిసౌత్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : స్థానిక గురుకుల డిగ్రీ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ డైరెక్టర్ యన్.కోదండ రామ్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్‌కు సంబంధించిన కథలు వివరించారు. క్రైస్తవం అనగా మతం కాదు మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏటిపి డాక్టర్ బి.వెంకటరమణ, డాక్టర్ ఎస్.నయీమ్‌భాను, డాక్టర్ ఎస్.ఎం.డి.బాషా, వై.మాధవి, లత, కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులతో సెమీ క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు.

# పల్నాడు జిల్లా వార్త



## పథకం ప్రకారమే వైకాపా దాడులు: తెదేపా నేతల విమర్శ

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పథకం ప్రకారమే టిడిపి వారిపై వైకాపా దాడులు, విధ్వంసానికి పాల్పడుతున్నారని, మాచర్లలో ప్రతిపక్ష నాయకులను హత్యాయత్నం చేసేందుకు వైకాపా వారు ప్రయత్నం చేశారని జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక వైద్యశాలలో చికిత్స పొందుతున్న పార్టీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులను పరామర్శించారు. ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులతో పాటు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట నియోజకవర్గ



ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడారు. ఒక పథకం ప్రకారమే వైకాపా దాడులకు పాల్పడిందన్నారు. టిడిపికి చెందిన వారి ఇళ్ళల్లో విలువైన వస్తువులను దొంగిలించారని, హింసను చేసి నియోజకవర్గ ప్రజలను భయాందోళనకు గురి చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. దాడులకు ముందు పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. తీవ్రంగా గాయపడిన టిడిపి కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అధికారపార్టీ దాడిలో షేక్.మీరావలి, బత్తుల వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డారన్నారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాచర్లలో ఉండగానే టిడిపి కార్యాలయంపై దాడి జరిగిందన్నారు. దాడులను నియంత్రించాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని తెలిపారు. పోలీసులు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మద్దతుదారులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జూలకంటి బ్రహ్మారెడ్డిని టిడిపి ఇన్‌ఛార్జిగా నియమించినప్పటి నుండి వైకాపాకు ఓటమి భయం పట్టుకుందన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తున్న అధికారులు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పల్నాడులో వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి హింసాత్మక చర్యలు పెరిగాయన్నారు. వైకాపా దాడిలో నష్టపోయిన కుటుంబాలను తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబు, యరపతినేని శ్రీనివాసరావులు తెలియజేశారు.

## నవజాత శిశు సంరక్షణా కేంద్రం ప్రారంభం

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నవజాత శిశు సంరక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి జేసి



శ్యామ్‌ప్రసాద్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు, నెలలు నిండకుండానే జన్మించే చిన్నారులకు వైద్యసేవలను అందించేందుకు శిశు సంరక్షణా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. పల్నాడు జిల్లా ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంలో సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో మరో ముందడుగు వేశామని తెలిపారు. పబ్లిక్ అండ్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో ఏర్పాటు చేసిన ఈ సంరక్షణ కేంద్రం రూ.28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక ల్యాబ్ అందుబాటులో ఉందన్నారు. ఎటువంటి రిపోర్టు కావాలన్నా వెంటనే అందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. వైద్యశాలలో రోజుకు వెయ్యి ఓపి వస్తుందన్నారు. రానున్న రోజుల్లో 1500లకు పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అనంతరం చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్ళి వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.

## రంగస్థలి పాటల పోటీల్లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ



నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నరసరావుపేట రంగస్థలి నిర్వహించిన పాటల పోటీలలో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. సోమవారం బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, కె.రామకోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, ఇస్కేపల్లి కృష్ణకిషోర్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు టౌన్‌హాల్లో ఈ నెల 18న పాటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో తమ కళాశాల విద్యార్థినులు కె.స్వాతి, ఎన్.జైనామేరీ బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. వారిని అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు ఉన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 118 మంది కృష్ణవేణి విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు 118 మంది ఫోకస్ ఇడుమేటిక్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారు. వివరాలను సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఫోకస్ సంస్థ ఆన్‌లైన్ క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించిందన్నారు. ఈ డ్రైవ్‌లో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని 118 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు తెలిపారు. వీరికి ఆన్‌లైన్ ఎగ్జామ్ నిర్వహించినట్లు తెలియజేశారు. టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించిన అనంతరం 118 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరికి నెలకు వేతనం రూ.20 వేలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు బాల కోటేశ్వరరావు, శివన్నారాయణ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్లు విడుదల



నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పట్టణంలో విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం అధ్యక్షత వహించారు. క్యాలెండర్లను విఎస్‌పి సాంబశివరావు, రాజేంద్రప్రసాద్‌రావు, బొడ్డపాటి దాసు, చేగు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి రామచంద్రరావు, రాజేంద్రప్రసాదరావు, అమర్, శ్రీనివాసరావులు సహకరించారు. వారిని ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం సత్కరించారు. కార్యక్రమంలో బొగ్గారపు నాగలక్ష్మి, జి.గజలక్ష్మి, నాగరాజేశ్వరి, పూనూరి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేయూత కార్యక్రమం

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : విద్యార్థులకు చేయూత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రీనరీ కార్పోరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో చింతా కిరణ్ మాట్లాడారు. డిసెంబర్ 21వతేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినమని తెలిపారు. ఆ రోజు పండుగ రోజని తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ పరిధిలోని మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల పరీక్షలకు ఎంతో అవసరమైన ప్యాడ్స్, పెన్నులు అందిస్తున్నామన్నారు. మొత్తం ఆరు వేల మ ంది విద్యార్థులకు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. తాము నిర్వహించే సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రీనరీ కార్పోరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్‌కుమార్ కోరారు.

## పల్నాడుజిల్లా ఏపి గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామిరెడ్డి

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఏపి గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షునిగా స్వర్ణ చిన్నరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి హాస్కార్‌రావులు పల్నాడు జిల్లా అధ్యక్షునిగా స్వర్ణ చిన్నరామిరెడ్డిని ప్రకటించారు. కౌన్సిల్ సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా ఆయన పేరును ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ రామిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను సత్వరమే రాబట్టేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

## పేదలకు సాయం చేయటం అదృష్టం: సిఐ

పిడుగురాళ్ళ, డిసెంబర్ 19, ప్రభాతవార్త: నిరుపేదలకు తన వంతు సహాయ సహాకారాలు అందించి ఆదుకోవడం అదృష్టమని పట్టణ సిఐ మధుసూదన్‌రావు అన్నారు .క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎస్.వి.ఎన్ కంపెనీ ఎండి ప్రదీప్ నూతన సంవత్సరం,నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం వృద్ధులకు



వస్త్రాలు,అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కంపెనీ డైరెక్టర్ టి.వెంకటరావు తెలియజేసారు.ఈ కారా ్యక్రమానికి పట్టణ సిఐ ఎక్సైజ్ సిఐ ముఖ్య అతిధులుగా పాల్గోని వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సిఐ మధుసూదనరావు మాట్లాడుతూ డబ్బు అనేది చాలా మందికి ఉంటుందని, కానీ మంచి మనసు అనేది కొంతమందికే వుంటుందని అలాంటి వారిలో ఎస్వీఎన్ కంపెనీ ఎండి ప్రదీప్‌ని కొనియాడారు.ప్రదీప్ చేసిన సేవా కార్యాక్రమాలను అభినందించారు. రాజు,సుబ్బారావు,కూరపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

## బదిలీలు జరుగుతుంటే...మళ్లీ సర్దుబాటు ఉత్తర్వులా.?

**యుటిఎఫ్ ఖండన**

పిడుగురాళ్ళ, డిసెంబర్ 19, ప్రభాతవార్త: ఒకవైపు జి.వో నం187 ప్రకరం ఉపాధ్యయ బదిలీల పక్రియ జరుగుచున్న సందర్భంలోనే పని సర్దుబాటు పేరిట గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులకు సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్,జి.విజయసారధి సోమవారం ఖండించారు.సర్దుబాటు పేరిట కొందరు ప్రజాప్రతినిధుల సిఫారసు మేరకు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు పల్నాడు జిల్లాలో రద్దు చేయించామని మరళా ఇప్పుడు ఇచ్చిన ఉత్తర్వులు కూడా అవసరమైన పాఠశాలకు సర్దుబాటు మార్చారని తెలియజేసారు.ఉపాధ్యాయుల బదిలీల సందర్భంగా సమాంతరంగా జరిగే ఈ పని సర్దుబాటు ఉత్తర్వులు నిలుపుదల చేయాలలని యూటిఎఫ్ డిమాండ్ చేసారు.ఎక్కువగా వున్న పాఠశాలలకు న్యాయం జరగకుంటే ఆందోళనకు సైతం దిగుతామని పి.ప్రేమ్‌కుమార్,జి.విజయసారధి తెలియజేసారు.

## జాతీయస్థాయి విద్యా కార్యక్రమానికి ఎస్తేరురాణి హాజరు

పెదకూరపాడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : లగడపాడు డిపిఇపి, పెదకూరపాడు మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా పని చేస్తున్న బండి ఎస్తేరురాణి టీచరు మన రాష్ట్రం తరపున ఎన్ఐఇపిఏ, ఎన్‌సిఇఆర్‌టి, న్యూ ఢిల్లీ వారు నిర్వహిస్తున్న జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. మన రాష్ట్రం తరపున ఈ



కార్యక్రమానికి ఐదుగురిని ఎంపిక చేయగా అందులో అవకాశం రావడం విశేషం. ఈ సందర్భంగా ఎస్తేరురాణి మాట్లాడుతూ ఎన్ఐఇపిఏ, ఎన్‌సిఇఆర్‌టి, న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల్లో లింగసమానత్వం - నిర్వహణ - నాయకత్వం అనే అంశంపై వర్క్‌షాప్‌లో పాల్గొని తన అనుభవాలను, అభిప్రాయాలను తెలియజేయడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను వివరించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన పల్నాడు జిల్లా డిఇఓ, ఏఎంఓ, మండల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావులకు, పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## మృతిచెందిన కౌలురైతు కుటుంబాలకు పవన్‌కళ్యాణ్ ఆర్థికసాయం

పెదకూరపాడు, డిసెంబర్ 19 ప్రభాత వార్త : జనసేన పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ మృతిచెందిన కౌలు రైతుల భరోసా యాత్రలో భాగంగా పెదకూరపాడు మండల పరిధిలోని కాసుపాడు గ్రామా నికి చెందిన కత్తుల శ్రీను, బలుసుపాడు గ్రామానికి చెందిన వీరబాబు, కాశిపాడు



గ్రామానికి చెందిన మల్లెల శ్రీనివసరావు, పెదకూరపాడు గ్రామానికి చెందిన శివయ్య, పాటిబండ్ల గ్రామానికి చెందిన కాశంబుడే, అబ్బురాజుపాలెం గ్రామానికి చెందిన సరిపూడి శంకర్, మిద్దె రామయ్య, పాడిపండ్ల లో 8 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లెల చలపతిరావు తెలిపారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తన సొంత నిధులతో మృతిచెందిన కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శౌవిరిలు, సిద్దంశెట్టి బుచ్చిబాబు, వీరబ్రహ్మం, కనిగండ్ల మధు, గోపి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడులో 'ఇదేం ఖర్మ రా రాష్టానికి' కార్యక్రమం

పెదకూరపాడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని 4,5 వార్డులలో ఇదేం కర్మ రాష్టానికి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ మాట్లాడుతూ నిత్యావసర ధరలు



పెరిగి రాష్ట్రంలో ప్రజలు ఇ బ్బందులకు గురవుతున్నారని, సంక్షేమం పేరుతో రాష్టాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి వడ్లమూడి అప్పారావు, గంగినేని లీలావతి, అజుముల్లా, ముంతాజ్, భాష్యం ఆంజనేయులు, సుజాత, మౌలాలి, మోదుగుల చంద్రశేఖర్, మల్లి, మిలటరీ మౌలాలి, తాళ్ళూరి వీర వసంతరావు, కృష్ణారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెహంతుల్లా జన్మదిన వేడుకలు

అచ్చంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : వైకాపా నాయకులు రామిశెట్టి నాని, క్రోసూరు మండల నాయకులు జూనియర్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు షేక్.రెహంతుల్లా జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా జన్మదిన కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ, నెనున్నానని ప్రజలకు అందుబాటులో ఉంటానని రెహంతుల్లా తెలిపారు.



# బాపట్ల జిల్లా వార్త



## భూసమస్యల పరిష్కారానికే 'మీభూమి - మా హామీ'

### -ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త: ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మీ భూమి - మా హామీ అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి అమలు చేస్తుందన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు, వీరన్ పాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలన చేశాయి కానీ భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపలేదన్నారు. అలాంటిది జగన్మోహనరెడ్డి ముందడు వచ్చి అన్ని భూములను రీ సర్వే చేయించి అసలైన భూ యజమానులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తున్నారన్నారు. పాలనను గ్రామస్థాయి, ఇంటి ముంగిటకు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. సచివాలయాల ఏర్పాటు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, తదితర పథకాలతో గ్రామాలను సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, కుర్రా పాములు, జడ్పీ వైస్ చైర్మన్ అనూరాధ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ దేవరపల్లి ప్రభుదాసుకు శ్రీశ్రీ కళావేదిక సత్కారం

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో ఒంగోలులో అంతర్జాతీయ సాహితీ సామాజిక సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో గుంటూరు వాస్తవ్యులు,ప్రముఖ సాహితీవేత్త,కళాకారులు డాక్టర్ ప్రభుదాసును ఒంగోలు మేయరు గంగాద సుజాత,సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మీ,శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ప్రధాన కార్యదర్శి ఈశ్వరీ భూషణం తదితరులు ఘనంగా సన్మానించి సత్కరించారు.



# సంగం రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం 12లక్షల లీటర్లకు పెంపు

### -సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ వెల్లడి

పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త: సంగం డెయిరీ రోజువారీ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎనిమిది లక్షల లీటర్ల నుంచి 12లక్షల లీటర్లకు పెంచాలని, పశుదాణా కార్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని వంద మెట్రిక్ టన్నుల నుండి రెండు వందల మెట్రిక్ టన్నులకు పెంచుతున్నట్లు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ చెప్పారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి సంగం డెయిరీలో సోమవారం డెయిరీ పాలకవర్గ సమావేశం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో మూడు ప్రాంతాలలో శాటిలైట్ డెయిరీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాజమండ్రి, విశాఖపట్టణం మధ్య ఒకటి, నెల్లూరు జిల్లాలో ఒకటి, తెలంగాణాలో మరో డెయిరీని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. దేశవాళి గేదెలు, ఆవుల నుంచి వచ్చే పాలలో అధికంగా ఉండే ఏ2 ప్రోటీన్ మిల్క్‌ను ప్రత్యేక బ్రాండ్‌తో సంగం డెయిరీ మార్కెట్లోకి తీసుకురానుందని ఆయన వివరించారు. సంక్రాంతికి కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తున్నామని తెలిపారు. డెయిరీ పాలసేకరణను విస్తృతస్థాయిలో పెంచాలని పాలకవర్గ సమావేశంలో నిర్ణయించామన్నారు. అనంతపురం జిల్లాలో కొత్తగా కూలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణాలో మహబూబ్‌నగర్, రాజమండ్రి ప్రాంతంలో పాల ఉత్పత్తులను మార్కెట్లోకి అందుబాటులోకి తెస్తామన్నారు. పశుదాణా కార్మాగారంలో 45లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్ర పశుసంవర్థకశాఖామంత్రి సిదిరి అప్పలరాజు సంగం డెయిరీ గురించి చేసిన ఆరోపణలు రాజకీయంగా కావాలని చేసినవే తప్ప మరొకటి కాదని చైర్మన్ నరేంద్రకుమార్ అన్నారు. రాజకీయంగా ఆరోపణ చేయడం ద్వారా సంగం డెయిరీ ప్రతిష్ట దిగజార్చాలని ఈ ప్రభుత్వం అనేక పర్యాయాలు ఒత్తిడి తీసుకొచ్చిందన్నారు. ఉత్పత్తిదారులు, వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా ప్రగతిపథంలో ముందుకు సాగుతునదని చైర్మన్ నరేంద్రకుమార్ తెలిపారు. సమావేశంలో పలువురు పాలకవర్గ సభ్యులు, సీనియర్ మేనేజర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## బిసి కులగణనపై భాజపా రెండు నాల్కల ధోరణి

### -ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు 'కేసన' విమర్శ

పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త: బీసీ కులగణనపై భారతీయజనతాపార్టీ పార్టీ రెండు నాల్కల ధోరణి అవలంభించడం బీసీలను మోసం చేయడమేనని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. నిడుబ్రోలులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021జనాభా లెక్కల సేకరణలో ప్రత్యేక ఓబిసి కాలమ్ ద్వారా కులజనగణన చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పిన బిజెపి ఆ హామీని తుంగలో తొక్కిందన్నారు.



కులజనగణనలో ఓబిసి కాలమ్‌ను తొలగించి బీసీలను మోసం చేయడమే కాక తీరని అన్యాయానికి గురి చేస్తున్నట్లు చెప్పారు. 2011లో నాడు ప్రతిపక్షంలో వున్న ఆ పార్టీ పార్లమెంట్ సాక్షిగా నాటి జనాభా లెఓక్కల సేకరణలో భాగంగా బీసి కులజనగణన ప్రత్యేక ఓబిసి కాలమ్ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేసిన బిజెపి నేడు అధికారంలోకి వుండి బీసి కులజనగణన జరగనీయకుండా మోకాలడ్డుతూ విచిత్ర వాదనలను వినిపిస్తుందన్నారు. ఉన్నత న్యాయస్థానాలు సైతం బీసి కులజనగణన చేయాల్సిందేనని కుండబద్దలుకొట్టిన్లు చెప్పినప్పటికీ మీనమేషాలు లెక్కించడం బీసీల అభివృద్ధిపై బిజెపికున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. ఏపి బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ విచారణకు తీసుకొన్న అత్యున్నతన్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖాలు చేయాలని ఆదేశించగా కులజనగణన అనేది క్లిష్టమైన అంశమని దానిని చేపట్టడం ద్వారా కులాల మధ్య వైషమ్యాలు రగులుతాయని, తద్వారా అశాంతి ప్రబలుతుందని కోర్టుకు సమాధానమిచ్చి బిసి సామాజిక వర్గాలపై తన కుటిల బుద్ధిని మరోసారి ప్రదర్శించిదన్నారు. కులమతాలకు అతీతంగా సామరస్యంతో మెలుగుతున్న దేశ ప్రజల మధ్యచిచ్చు పెట్టి ఓట్లు దండుకోవడం కోసం బిజెపి ఆడుతున్న నాటమని కేసన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2006నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్‌క్లాసెస్ కమిటి తన నివేదికలో దేశం మొత్తం మీద 2600పైగా కులాలు ఉన్నాయని తెలుపగా కేంద్రం ప్రభుత్వం మాత్రం దేశంలో 42లక్షల కులాలున్నాయని కాకి లెక్కలతో వితండ వాదాన్ని వినిపించి బీసీలను ఆయోమయానికి గురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1953కాకా కలేక్కర్ కమీషన్ తన నివేదికలో బీసి సమాజం అభివృద్ధి చెందాలంటే ముందుగా బీసి కులజనగనణ జరగాలని తన నివేదికలో స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగిన ధర్నాలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొని కులజనగణన అంశానికి మద్దతు ప్రకటించిన విషయాన్ని కేసన గుర్తు చేశారు. బిజెపి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కేసన శంకరరావు డిమాండ్ చేశారు. సమావేశంలో తెనాలి డెల్టా అధ్యక్షుడు కోటి అనీల్‌కుమార్, మండలాధ్యక్షుడు షప్రూ, సంచారజాతుల అధ్యక్షుడు యల్.కోటేశ్వరరావు, బిసి నాయకులు కె.శంకర్, నాని,యువజన రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిందితుని అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ కె.స్రవంతిరాయ్

## క్యాంటీన్‌ను తగులబెట్టినకేసులో నిందితుని అరెస్టు

తెనాలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త: మునిసిపల్ క్యాంటీన్‌ను తగులబెట్టనకేసులో నిందితుడిని అరెస్టుచేసినట్టు తెనాలి డిఎస్పీ స్రవంతిరాయ్ తెలిపారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాఆడరు. ఈనెల17న రాత్రి సమయంలో చంద్రబాబునాయుడుకాలనీకి చెందిన సూరికొండ సీతారామయ్య మార్కెట్ ఏరియాలో తోపుడు బండిపై పండ్లు అమ్ముకుని జీవించేవాడు.. తనకు పరిచయస్తురాలైన సునీత కూడ అక్కడే పండ్లు అమ్ముకుని జీవిస్తూ ఉంటుంది.. ఆమె ప్లాస్టిక్ ట్రేలను క్యాంటీన్ ముందు పెట్టి వెళ్లిందని,సీతారామయ్య ఆ పెట్టెలో ఉన్న వేస్ట్‌కు మద్యం మత్తులో నిప్పు పెట్టటంతో అది క్యాంటీన్‌కు అంటుకుని మంటలు రేగాయన్నారు. దీంతో క్యాంటీన్ తగులబడిందని తెలిపారు. మునిసిపల్ కమిషనర జస్వంతరావుఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు సీతారామయ్యను అరెస్టు చేసినట్టు డిఎస్పీ తెలిపారు. కేసును త్వరగా ఛేధించిన సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐ డేవిడ్ దాస్, ఎఎస్ఐ రత్నరాజు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావును డిఎస్పీ అభినందించారు.

## 'స్పందన'కు 8అర్జీలు



పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి స్పందన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన పలువురి వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. అందుకు సంబంధించిన వివరాలను విలేకర్లకు తెలిపారు. పట్టణానికి చెందిన మన్నవ పద్మావతి, మన్నవ దుర్గాప్రసాద్ స్థలాన్ని సర్వే చేయాలని అర్జీ అందజేశారు. కసుకర్రు గ్రామానికి చెందిన జి.వీరయ్య తనకు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. దండమూడి గ్రామానికి చెందిన ఎల్‌వి రామచంద్రారెడ్డి సర్వే కోసం, చింతలపూడి గ్రామానికి చెందిన మందపాటి మస్తాన్ డూప్లికేట్ హౌస్ సైట్ పట్టా కోసం ధరఖాస్తు అందజేశారు. మునిపల్లె గ్రామానికి చెందిన మునిపల్లె హెచ్‌ఎస్ బాబు, ఎంపి విఠల్‌ప్రసాద్ పట్టాదారు పాసుపుస్తకం కోసం అర్జీని సమర్పించినట్లు చెప్పారు. పట్టణానికి చెందిన పులుగు ఇమ్మానియేలు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, 12వ వార్డు సచివాలయం నుంచి 13వ వార్డు సచివాలయానికి మార్చాలని, మోపర్తి కమలమ్మ మునిసిపల్ వాటర్ కోసం దరఖాస్తు చేసినట్లు చెప్పారు. వీటిని ఆయా శాఖలకు పంపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## వాసవీ క్లబ్ జోన్ చైర్మన్‌గా 'బొమ్మిశెట్టి'



పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త: వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్217ఎ, రీజియన్6, జోన్ చైర్మన్ 3గా బొమ్మిశెట్టి వెంకట సూర్య కిషోర్‌కుమార్‌ను నియమిస్తూ డిస్ట్రిక్ గరవ్నర్ గోనుగుంట్ల జయంత్‌కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. చైర్మన్‌గా నియవి ంతులైన బొమ్మిశెట్టి గతంలో పొన్నూరు వాసవిక్లబ్ అధ్యక్షుడిగా, 2017లో డిస్ట్రిక్ట్ చైర్మన్‌గా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టిని పలువురు అభినందించారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర వ్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టూడెంట్ కౌన్సిలర్ గడ్డం సుధీర్ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులు భయానికి, ఆందోళనకు, ఒత్తిడికి గురికావద్దని సూచించారు. కష్టకాలంలో దేవుడిని ప్రార్థించాలని, తొందరపడి క్షణికావేశంలో కష్టసుఖాలనేవి సాధారణమని, జీవితంలో చీకటి తర్వాత వెలుగులు కూడా నిండుతాయని తెలియజేశారు.




జీవితంలో దేవుడు ఎప్పుడూ మీకు తోడుగా ఉంటాడని, మిమ్మల్ని సమున్నత స్థానాలకు తీసుకెళ్తాడని తెలియజేశారు. ఏసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలని తెలిపారు. సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించారన్నారు. ధర్మం కోసం అడుగులు వేసే ఎవరైనా సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తారనేది క్రీస్తు జీవితం ద్వారా మనకు తెలుస్తుందన్నారు. సత్యాన్ని మానవాళికి ప్రకటించడంతో శాంతి, సహనాలను ప్రభువు ఎప్పుడూ విడిచిపెట్టలేదని చెప్పారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులకు ముంస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు అందించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి, ప్రపంచ శాంతికి



సర్వమానవాళి సౌభ్రాతృత్వానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు లోకరక్షకుడని, ఆయన పుట్టకతోనే సమస్త మానవాళికి రక్షణ వచ్చిందని అన్నారు. క్రిస్మస్ పండుగ ఆచారాలకు సంబంధించిన పండుగ కాదన్నారు. ఇది ఆత్మీయతను పెంచే అనిర్వచనీయమైన అనుభవం అన్నారు. ప్రపంచంలో కొన్ని పండుగలు, కొన్ని ప్రాంతాలకు, కులాలకు, మతాలకు సంస్కృతులకు మాత్రమే పరిమితమై ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివా,వివిఐటిలో సెమీక్రిస్మస్ వేడుక

పెదకాకాని,డిసెబంర్19,ప్రభాతవార్త: వివా,వివిఐటి కళాశాలనందు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా క్రీస్తు బోధకుడు వంగూరి సురేష్,అమెరికాకు చెందిన ఐయూసీఇ సభ్యుడు దండు రామరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులుక్రీస్తు గీతాలను,నృత్యాలు ప్రదర్శించినారు. క్రీస్తుజనననం పురస్కరించుకొని కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు బహుమతులను అందిచారు.తోటివారిని అదరించి ప్రేమించాలన్న ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని విద్యార్థులు సమైఖ్యతతో మెలగాలని తెలిపారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎమ్డీఓ శ్రీనివాసులు



కొల్లిపర,డిసెంబరు 19 ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చివలూరు,కొల్లిపర గ్రామాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు భార్గవ్,మృత్యుంజయరావు,ఉషా తదితరులు పాల్గొన్నారు.

## 'ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొల్లిపర,డిసెంబరు 19 ప్రభాతవార్త: ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగించుకోవాలని ఏడిఏ వెంకట్రావు పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని చివలూరు రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో జమ కావటంతో రైతు దాది శివనాగేశ్వరరావుకు వాటికి సంబంధించిన వివరాలు అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వెంకట్రావు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తక్కువ ధరలకు అమ్ముకోకుండా రైతు భరోసా కేంద్రాల్లోనే



అమ్ముకోవాలన్నారు.రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖతాల్లో ఒక్కరోజులోనే నగదు జమ అయినట్లు చెప్పారు.సమావేశంలో సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి,వ్యవసాయాధికారులు,రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద,ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెన్షనర్లు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : పెన్షనర్లను జాతి విలువైన మేధోసంపదగా పరిగణించి సమాజాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలని,ఇప్పటికే చాలామంది పెన్షనర్లు స్వచ్ఛందసేవకులుగా అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పెన్షనర్లు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో విశ్రాంత వాణిజ్యపన్నుల శాఖ డిప్యూటీ కమీషనర్ కళానిధి బి వేదయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు,ప్రభుత్వేతర సంస్థలు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందించే నెలసరి పెన్షన్ ఎవరిదయ,భిక్ష,బహుమానం లేదా ఎక్స్‌గ్రేషియా కాదని సుప్రీంకోర్టు నాటి ప్రధానన్యాయమూర్తి వై.వి.చంద్రచూడ్ డిసెంబర్ 17,1983న డిఎస్ నతారా కేసు విచారణ సందర్భంగా సంచలనాత్మక తీర్పు నిచ్చారన్నారు.ఉద్యోగిగా వ్యక్తి అందించిన అమూల్యమైన సేవలను గుర్తించి ఇచ్చే గౌరవప్రదమైన ఆర్థిక వెసులుబాటే నెలసరి పెన్షన్ అని ఆతీర్పులో స్పష్టంచేయబడిందన్నారు .అవిశ్రాంతంగా సేవలందిస్తున్న బి.వేదయ్యను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. విశ్రాంత జీవనంలో కూడా వందలాది సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలను వేదయ్య నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. విద్యావేత్త చంద్రయ్య, సుబ్బారెడ్డి,సింగరయ్య ప్రసంగించారు.

## ఇస్లాంపేటలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

మంగళగిరి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇస్లాంపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అన్ని రకాలుగా ధరలు పెరిగిపోయాయని అలాగే కరెంట్ చార్జీలు,నిత్యావసర సరుకులు రేట్లు భారీగా పెరగడంతో ప్రజలు



తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,షేక్ సుభాని,షేక్ షరీఫ్,నల్లగొండ పరమేశ్వరరావు,షేక్ సమీరా,షేక్ భాషా,కొత్తపేట హుస్సేన్,పఠాన్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## 'స్త్రీశక్తి' కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్ల పంపిణీ

మంగళగిరి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ సహకారంతో "స్త్రీ శక్తి" కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్‌లో శిక్షణ పొందిన 5వ బ్యాచ్‌కు సర్టిఫికేట్లు అందజేశారు. మహిళల స్వయం ఉపాదే లక్ష్యంగా వారి జీవనోపాధి కోసం నారా లోకేష్ సహకారంతో "స్త్రీ శక్తి" కార్యక్రమం కొనసాగుతుందని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు.60రోజుల టైలరింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న 35మంది 5వ బ్యాచ్ మహిళలకు సర్టిఫికేట్లు,స్వయం ఉపాధి కోసం నారా లోకేష్ సహకారంతో ఉచితంగా టైలరింగ్ మెషిన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంగళగిరి



నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి,వింజమూరి ఆశాబాల,మంచికలపూడి వైష్ణవి,కేసంనేని అనిత,దామర్ల పద్మజ,యలమంచిలి పద్మజ,లలిత ప్రత్యూష,ఉడతా లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటుకు 'అంబటి' భూమిపూజ



సత్తెనపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు సోమవారం రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు భూమిపూజ చేశారు. పట్టణంలోని వావిలాల మున్సి పల్ కాంప్లెక్స్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్వి రాన్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసి సాంబశివరావు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత డౌన్ మార్కెట్ జట్టు

మాచర్ల, డిసెంబరు 19 ప్రభాతవార్తః మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో నిర్వహిస్తున్న గ్రామస్థాయి క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిశాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక ల్లో భాగంగా ఈ పోటీలను జరిపారు. ఈ పోటీల్లో డౌన్



మార్కెట్‌కు చెందిన టీం విజేతగా నిలిచింది. ఈ టీంకు సోమవారం రూ. 10,116ల నగదు బహుమతిని ప్రాజెక్ట్ టీం ఏఈ నరసిం హమూర్తి అందించారు. కాగా రన్నరప్‌గా నిలిచిన టీంకు రూ. 5116లను అందించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ క్రికెట్ పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటకూర పరమేశ్వరరావు, బూడిద శ్రీను, పెరుమాల వెంకట్రామయ్య, రామిరెడ్డి, ముసలయ్య, మైలపల్లి నూకరాజు, మస్తాన్, రాంబాబు, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

తాడేపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : మహానాడులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత.స్పెషల్ బ్రాంచ్ పోలీసులిచ్చిన సమాచారంతో తాడేపల్లి మహానాడు 15వ లైనులో అక్రమంగా తరలిస్తున్న 30బస్తాల రేషన్ బియ్యాన్ని తాడేపల్లి పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఇద్దర్ని అదుపులోనికి తీసుకుని పోలీసులు కేసు నమోదుచేశారు.

## విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత అవసరం: ఎమ్మెల్యే 'బొల్లా'

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ రాణించాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు.



రాష్ట్ర సీఎం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజిలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి ఎమ్మెల్యే బొల్లా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడల్లో కూడా రాణించి వినుకొండ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సీఎం జగన్ జన్మదినోత్సవం సందర్భంగా నేడు మెగా రక్తదాన శిబిరం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు19, ప్రభాతవార్త: వర్సిటీలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గుంటూరు రెడ్‌క్రాస్, ఏఎన్‌యు ఎన్ఎస్ఎస్‌లు సంయుక్తంగా ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నాయి. వికాస భవన్‌లో ఉదయం 9.30గం॥లకు శిబిరం ప్రారంభంకానుంది. ఔత్సాహికులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని వర్సిటీ అధికారులు కోరారు.

## ఉచిత మధుమేహ పరీక్షా కేంద్రం




గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 112వ స్థాపన దినోత్సవం సందర్భంగా సోమవారం డాక్టర్ మోహన్స్ డయాబెటిక్ స్పెషలైజ్డ్ సెంటర్ వారి ద్వారా ఉచిత షుగర్ టెస్ట్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 150మందికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో రీజనల్ హెడ్ శ్రీజయ్ మండాపే,బ్యాంక్ ముఖ్యఅధికారులు శోభనాకుమారి,రాజన్‌కుమార్,సీనియర్ మేనేజర్ షఫీఉల్లాషేక్,బ్యాంక్ సిబ్బంది,హస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'స.హ.చ.ను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలి '

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : సమాచారహక్కు చట్టం నీరుకారుతున్న తరుణంలో ఆర్టీఐ చట్టంలోని కొన్ని సెక్షన్‌లను సవరించాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తుందని అందుకుగాను నూతన డేటా ప్రొటెక్షన్ బిల్లును ప్రతిపాదిస్తుందని దీన్ని ప్రజాస్వామ్యవాదులు,సమాచార హక్కు చట్టం అమలు ఉద్యమ కార్యకర్తలందరూ కలసి అడ్డుకోవాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. డేటా ప్రొటెక్షన్ బిల్లులోని నిర్వచనం ప్రకారం వ్యక్తులు,సంఘాలు,సంస్థలతోపాటు రాజ్యం సైతం పర్సన్ పరిధిలోకే వస్తుందని కాబట్టి సహ దరఖాస్తుదారులు దేని గురించి అడిగినా వ్యక్తిగత సమాచారం పేరిట ప్రతిదాన్ని తిరగ్గొట్టే ముప్పుందని ఆందోళన వ్యక్తంచేశారు.

## విద్యుత్ ఆదాలో జాతీయస్థాయి అవార్డు

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : మోస్ట్ ఎనర్జీ ఎఫిషియెంట్ అప్లయెన్స్ అవార్డుతో భారత ప్రభుత్వ ఇంధన శాఖ,నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులు (ఎన్ఈసీఏ) 2022 లో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఈఈ) గుర్తించింది.ఈ అవార్డు కమిటీ హైయర్ యొక్క మోడల్ నెంబర్ హెచ్ఆర్‌డి 1955,ఫైవ్‌స్టార్ శ్రేణిని గుర్తించడంతో పాటుగా ఈ విభాగంలో విజేతగా నిలిపింది.వరుసగా రెండవ సంవత్సరం ఎన్ఈసీఏ వద్ద హైయర్‌ను బీఈఈ గుర్తించింది.ఈ అవార్డుల వేడుక న్యూఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగింది.

# కౌలురైతులకు అండగా 'జనసేన'

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: రైతులు, కౌలు రైతులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలుస్తూ సొంతంగా ఒక్కో కుటుంబానికి రూ. 1లక్ష ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు అన్నారు. సత్తెనపల్లిలో జరిగిన కౌలు రైతుల భరోసా యాత్రలో వినుకొండ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన



పుట్టా సుబ్బారావు, చందులూరి సుబ్బారావు, గోగసాని నాగేశ్వరరావు, మేడబోయిన రామకృష్ణ, ఈర్ల ఆంజనేయులు, అనిల్ కుటుంబాలకు పవన్ ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కౌలు రైతులకు అండగా నిలిచిన పవన్ కళ్యాణ్‌కు, జనసేన పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వి.అప్పాపురంలో వరి పంట కోత ప్రయోగాలు



నూజెండ్ల,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలంలోని వి. అప్పాపురంలో వ్యవసాయాధికారులు వరి పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఎకరాకు 33 బస్తాలు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. పంట కోత ప్రయోగ ఫలితాలు ప్రామాణికంగా రైతులకు పంటల భీమా వర్తిస్తుందని చెప్పారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అశోక్, ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ రెప్రజెంటేటివ్ సిహెచ్ శ్రీను, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వి. తిరుపతిరావు, రోషిరెడ్డి, టి. వెంకాయమ్మ, సయ్యద్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామి దేవస్థానంలో అన్నదానం

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: స్థానిక నర్సరావుపేట రోడ్డు విఠంరాజుపల్లి వద్ద గల శ్రీ జ్యేష్ఠలక్ష్మి సమేత శ్రీ శనైశ్చరస్వామి దేవస్థానం నందు అన్నదానం కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు ఆలయ పాలకమండలి అధ్యక్షులు జానపాటి పరమేశ్వరరావు తెలిపారు. ఈ నెల 24



శనివారం నుంచి ప్రతి శనివారం భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, పి. సాయికుమార్, బాలకృష్ణ, శింగంశెట్టి వెంకటనారాయణ, పి. కనకారావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వినుకొండ,డిసెంబర్19 ప్రభాత వార్త: జిల్లా పౌర సరఫరాల శాఖ కలెక్టర్ ఎ. శ్యామ్‌ప్రసాద్ ఆదేశాల మేరకు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు వినియోగదారుల కేసుల పరిష్కారంపై వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల డిప్యూటి తహశీల్దార్ విద్యాసాగర్ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా కాలేజి అధ్యాపకులు వ్యవహరించారు.

## యువతను తప్పుదోవ పట్టిస్తున్న ప్రాంతీయ పార్టీలు

గుంటూరు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని మరచి వివిధ ప్రాంతీయ పార్టీలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని బిజేపి జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.రామకృష్ణ ఆధ్వర్యంలో బిజేపి సిద్ధాంతాలకు ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గుంటూరు నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన



యువకులు 50మంది నూతనంగా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్రమోడీకి ప్రపంచదేశాలు జి-20 అధ్యక్షత అనే బాధ్యతను అప్పగించిన తరుణంలో భారతదేశంలోని యువత అందరూ కూడా పెద్దఎత్తున భారతీయ జనతా పార్టీవైపు చూస్తున్నారన్నారు.అలాగే నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి ఈరోజు ప్రతి ఒక్కరికి కళ్ళకి కట్టినట్లుగా కనబడుతుందని చెప్పారు.యువతను చెడు మార్గం దిశగా నడిపించేటట్లు రెండు ప్రాంతీయ పార్టీలు పనిచేస్తున్నాయని మండిపడ్డారు.గుంటూరు నగరంలోని స్వర్ణభారతీనగర్,సుగాలికాలనీ,శివనాగరాజు కాలనీ,నెహ్రునగర్,ఎటి అగ్రహారం లోని పలువురు యువత భారతీయ జనతాపార్టీలో చేరడం జరిగిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలగలేటి గంగాధర్,పాలపాటి రవికుమార్,బుల్లిబాబు,నూతనంగా పార్టీలో చేరినవారిలో అడపా ఫణి,కంచిబోట్ల హర్షవర్ధన్ శాస్త్రి,తూనుగుంట్ల రాజేష్,భూపతి ఈశ్వరరావు,సునీత మొదలగు వారున్నారు.

# పెద్దగొట్టిపాడు నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : ఇద్వా వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు ఆధ్వర్యంలో పెద్దగొట్టిపాడు సాంఘీక బహిష్కరణ సంఘటనలోని 71మంది నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ,గుంటూరు కలెక్టరేట్,ఎస్పీ ఆఫీస్‌ల వద్ద ధర్నాలు చేశారు.తొలుత గుంటూరు అంకమ్మనగర్‌లోని డాక్టర్ గోళ్ళమూడి ఇంటివద్ద నుండి కలెక్టరేట్ వరకు పెద్దగొట్టిపాడు సాంఘీక బహిష్కరణ బాధితులు 500మంది భారీ ర్యాలీ నిర్వహించారు.అగ్రకుల నిందితులను అరెస్టు చేయాలంటూ బాధితులు పెద్దపెట్టున ర్యాలీలో నినాదాలు చేశారు.డాక్టర్ గోళ్ళమూడి ఎస్పీ హాఫీస్ తో ..ఐఓను మార్చాలని,బాధితుల పట్ల ప్రత్తిపాడు ఎస్సై ప్రతాప్ దురుసుగా మాట్లాడుతున్నాడని నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బాధితులకు రక్షణ లేకుండా పోయిందని,ఎస్సీ ఎస్టీ రూల్ 12(1)



ప్రకారం కలెక్టర్,ఎస్పీలు సంయుక్తంగా సంఘటనా స్థలం సందర్శించాలని వివరించగా ఎస్పీ స్పందించి ఐఓను మారుస్తానని,ఎస్పీపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కలెక్టరేట్ స్పందనలో జాయింట్ కలెక్టర్ రాజకుమారికి బాధితులు మరియు డాక్టర్ గోళ్ళమూడి వినతిపత్రం అందించారు. కొచ్చర్ల మార్తమ్మ,కొచ్చర్ల శ్రావణి,బూసి జ్ఞానమ్మ,బూసి మరియమ్మ, బూసి మౌనిక,బూసి సౌరమ్మలు పర్యవేక్షించగా,గ్రామ నాయకులు పిల్లి శాంసన్,జొన్నలగడ్డ మరియదాసులు పాల్గొని విజయవంతం చేశారు.

## జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం: ఎమ్మెల్యే 'బొల్లా'

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: ప్రభుత్వం జగనన్న కాలనీల్లో పేదల ఇళ్ళ నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగు తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వెంకుపాలెం వద్ద జగనన్న కాలనీ నందు కరెంటు సరఫరా నిమిత్తం 33/11 కెవి



విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు ఎమ్మెల్యే బొల్లా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కాలనీ నందు తారరోడ్లు, డ్రైనేజీలు, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పేద సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 32 లక్షల మంది పేదలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం రుణాలు అందిస్తుందని అన్ని వసతులు కల్పిస్తుందని తెలియజేశారు. తెదేపా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా పాలన రాష్ట్రానికి పట్టిన ఖర్మ

### -.పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు జివి ధ్వజం

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: వైకాపా పాలన రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. తెదేపా ఆధ్వర్యంలో మండలంలోని కొప్పుకొండ గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ గ్రామంలోని ప్రతి ఇంటింటి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ మాట్లాడారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రానున్న ఎన్నికల్లో వైకాపాను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.100 లాక్కొనే వైకాపా దోపిడి విధానములను ప్రజలు గుర్తించాలన్నారు. మళ్ళీ వైకాపాకు అధికారం వస్తే రాష్ట్ర భవిష్యత్‌ను ఎవరు కాపాడే పరిస్థితి ఉందన్నారు. ఇసుక, మట్టి, మద్యం, రేషన్ దందాలతో వైకాపా నాయకులు కోట్లు అక్రమంగా సంపాదించారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చెబుతున్న మాటలకు జరుగుతున్న అభివృద్ధికి పొంతన లేదన్నారు. మూడున్నరేళ్ళ కాలంలో వందల కోట్లు అక్రమంగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని సంపాదించారని ఆరోపించారు. తెదేపా చేస్తున్న పోరాటానికి మద్దతుగా 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ప్రజలన కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆకుమల్ల ఖాసీం, ముత్తినేని ఏడుకొండలు, మద్దుకూరి రాంబ్రహ్మం, మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, చల్లా ప్రసాద్, కానాల వెంకటేశ్వరరెడ్డి, మాదాల చిరంజీవి, మక్కెన రమేష్, యాదగిరి రామయ్య, మొగిలి వెంకట్రావు, కర్నాటి వెంకటరెడ్డి, లగడపాటి శ్రీనివాసరావు, గద్దె మస్తాన్‌రావు, వీరగంధం ఆనంద్, తెలుగ యువత నాయకులు నర్రా కిషోర్, ప్రశాంత్, పి. సాయి, పాలడుగు యలమంద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూడిపూడి నాట్యంలో నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ప్రతిభ

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : స్థానిక వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ నెంబర్ 88లో 4వ తరగతి చదువుతున్న సొరకొండ రోష్ణహర్షిత (పిఎంసీ వైస్ చైర్‌పర్సన్ జ్యోతి కుమార్తె) కూచిపూడి నాట్యాన్ని రుద్ర కళాక్షేత్రంలో నేర్చుకుంటూ అత్యంత ప్రతిభను కనబరిచింది.ఈ నేపథ్యంలో డిసెంబర్ 17న విజయవాడలో జరిగిన మహిషాసుర మర్ధని మహాబృంద



నాట్యంలో పాల్గొని 10 అంతర్జాతీయ పురస్కారాలను కైవశం చేసుకుంది.ఇటువంటి కళలను ప్రోత్సహించడంలో తమ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని పాఠశాల హెడ్మాస్టర్ పి.రమేష్ పేర్కొంటూ ఆ బాలికను అభినందించారు.తమ పాఠశాల నుండి ఇంత ప్రతిభ పొందిన హర్షిణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అత్యుత్తమ ప్రతిభా పాటవాలను కళారంగంలో చాటాలని ఆయన ఈ సందర్భంగా హర్షిణిని టీచర్లు,విద్యా కమిటీ చైర్మన్ చందు పవన్‌కుమార్ ఇతర సభ్యులు అభినందించారు.

## వాటర్‌ప్లాంట్ పున:ప్రారంభం

వట్టిచెరుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త : ఆ గ్రామ మంచినీటి చెరువునీరు తాగడానికి కొబ్బరి నీళ్ళలా ఉంటాయని పూర్వం నుంచి నానుడి.కాలక్రమంలో మంచినీటి చెరువులలో పూడిక చేరడం,వివిధ రకాల ముళ్ళచెట్లతో చిట్టడవిగా మారిపోవడం వంటి కారణాల వల్ల నీరుతాగే పరిస్థితి లేకుండా పోయింది.వట్టిచెరుకూరు మండల పరిధి కాట్రపాడు గ్రామ మంచినీటి చెరువుల పరిస్థితి.గత 12సంవత్సరాల క్రితం గ్రామస్థుల తాగునీటి అవసరాల కొరకు దాతలు వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయగా,అనతికాలంలోనే సరైన మెయింటెనెన్స్ లేక వాటర్ ప్లాంట్ మూతపడింది.అప్పటినుండి సుమారు 2.5కిలోమీటర్ల దూరంలో చమళ్ళమూడి గ్రామం వెళ్ళి తాగునీటి అవసరాల కొరకు కాట్రపాడు గ్రామస్థులు నీటిని కొనుగోలు చేసి తెచ్చుకోవడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.తాగునీటి



సమస్యపై గ్రామ సర్పంచ్ మేదరమెట్ల శివశంకర్‌ను కలసి గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేసినట్లు తెలిపారు.పంచాయతీలో నిధులు లేవని,గ్రామస్తులు తమ సహాయ సహకారాలు అందించినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని గ్రామసర్పంచ్ గ్రామస్తులతో తెలిపినట్లు సమాచారం.కాట్రపాడు గ్రామస్తులు స్వచ్ఛందంగా సుమారు రూ.1.50లక్షలు చందాలు ఇవ్వగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ లో దెబ్బతిన్న మిషనరీ తెప్పించి గ్రామస్తుల సహాయ సహకారాలతో 3రోజుల్లోపే మరమ్మత్తులు పూర్తిచేశారు.సోమవారం ఉదయం గ్రామసర్పంచ్ మేదరమెట్ల శివశంకర్,గ్రామస్తుల చేతుల మీదుగా వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు.అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,వాటర్ ప్లాంట్ నిర్వహణ పూర్తిగా పంచాయితీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.అవకాశం వచ్చినప్పుడు కాయిన్‌బాక్స్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

